**ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం**
**కమీషనర్, పంచాయతీ రాజ్& గ్రామీణ అభివృద్ధి వారి కార్యాలయ ,**
**తాడేపల్లి, గుంటూరు జిల్లా, ఆంప్ర.**

మెమో No.**1765832**/PR&RD/2025, తేదీ:03-01-2026

**విషయం:** CPR&RD – SWM - "స్వచ్ఛ సంక్రాంతి – స్వచ్ఛ గ్రామ పంచాయతీలు – **2026**" - గ్రామ పంచాయతీలలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం అమలు – 05.01.2026 న ప్రత్యేక గ్రామ సభల నిర్వహణ – మార్గదర్శకాలు – జారీ.

**సూచిక"** 1. ప్రభుత్వ మెమో నెంబర్ 3082065, తేదీ 24.12.2025
2. కమిషనర్, పంచాయతీ రాజ్ & గ్రామీణ అభివృద్ధి, ఆంధ్ర ప్రదేశ్ వారి ఆదేశాలు

***

పై సూచిక మేరకు, రాష్ట్రం లోని అన్ని గ్రామ పంచాయతీ లలో శాస్త్రీయ విధానంలో ఘన వ్యర్థాల నిర్వహణ విధానాలను అమలు చేసి, గ్రామాలను చెత్త కుప్పల లేని (లెగసీ వ్యర్థాలు సహా) గ్రామాలుగా తయారు చేయుటకు గాను 26.12.2025 నుండి 04.01.2026 వరకు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలను నిర్వహించ వలసినదిగా ఇప్పటికే ఆదేశాలు జారీ చేయడం జరిగింది.

ఈ క్రమంలో **"స్వచ్ఛ సంక్రాంతి – స్వచ్ఛ గ్రామ పంచాయతీలు – 2026"** ముఖ్య లక్ష్యంగా ఈ కార్యక్రమాలను జనవరి 10, 2026 వరకు పొడిగించడం జరిగినది. ఈ ప్రత్యేక కార్యక్రమం కొనసాగింపుగా, ప్రజల భాగస్వామ్యంతో గ్రామాలను శాశ్వతంగా శుభ్రంగా నిలుపుటకు **05.01.2026 న ప్రత్యేక గ్రామ సభలు** నిర్వహించవలసిందిగా ప్రభుత్వం ఆదేశించినది. ఈ నేపథ్యంలో, జిల్లా పంచాయతీ అధికారులకు (District Panchayat Officers) క్రింది మార్గదర్శకాలు జారీ చేయబడుతున్నవి.

**1.** గ్రామ సభకు ముందస్తు చర్యలు **(26.12.2025 నుండి 04.01.2026 వరకు), "స్వచ్ఛ సంక్రాంతి – స్వచ్ఛ గ్రామ పంచాయతీలు – 2026"** ముఖ్య లక్ష్యంగా **జనవరి 10, 2026 వరకు పొడిగింపు**: ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమానికి సంబంధించి క్రింది చర్యలను చేపట్టవలెను.

i. 26.12.2025 నుండి 04.01.2026 వరకు ప్రతిరోజూ చెత్త కుప్పలను తొలగించి, లెగసీ వ్యర్థాలు సహా అన్ని చెత్త కుప్పలను 04.01.2026 నాటికి పూర్తిగా తొలగించాలి. అవసరమైతే ఘన వ్యర్థాల నిర్వహణకు సంబంధించిన శాస్త్రీయ విధానాలు, డ్రై & వెట్ వ్యర్థాల వేర్పాటు, బయో రిమిడియేషన్, బయో మైనింగ్ మొదలైనవి అనుసరించవచ్చు. ఈ క్రమంలో "స్వచ్ఛ సంక్రాంతి – స్వచ్ఛ గ్రామ పంచాయతీలు – 2026" ముఖ్య లక్ష్యంగా ఈ కార్యక్రమాలను **జనవరి 10, 2026 వరకు పొడిగించడం జరిగినది.**

**ii. 26.12.2025 నుండి 10.01.2026 వరకు SWPC షెడ్లలోని నాడెప్ తొట్లలను తడి చెత్త, పశువుల పేడ మరియు ఇతర వ్యవసాయ వ్యర్థాలతో నింపాలి.**

iii. 26.12.2025 నుండి 10.01.2026 వరకు డ్రై వ్యర్థాలను వేరు చేసి, డ్రై వ్యర్థాల తొట్లలలో వర్గాల వారీగా ఉంచాలి.

**iv. ప్రస్తుతం వర్మి కంపోస్ట్ తయారీ ప్రక్రియ మొదలు పెట్టని గ్రామ పంచాయతీలలో వర్మీ కంపోస్ట్ తయారీని వెంటనే ప్రారంభించాలి.**

v. గ్రీన్ అంబాసిడర్లు మరియు గ్రీన్ గార్డులకు రేడియం జాకెట్లు సహా PPE కిట్లను సరఫరా చేయాలి.

vi. **గ్రామంలోని రహదారుల అంచులలో ఉన్న పశువుల పేడ కుప్పలను తొలగించి, పూర్తిగా శుభ్రం చేయాలి. ఈ ప్రక్రియలో, రైతులతో ఒప్పందాలు కుదుర్చుకుని, SWPCలో తయారయ్యే వర్మీ కంపోస్ట్‌ను 50:50 నిష్పత్తిలో**

**(గ్రామ పంచాయతీ : రైతు) పంచుకునే విధంగా పశువుల పేడ వినియోగించవచ్చు.**
vii. అన్ని SWPCలలో నీరు, మరుగుదొడ్లు మరియు విద్యుత్ సదుపాయాలు కల్పించాలి.
viii. గ్రామ పంచాయతీ పరిదిలోని రెడ్ స్పాట్స్ (చెత్త పడేసే ప్రాంతాలు) ను తొలగించి, ఆ ప్రదేశంలో పచ్చదన ప్రాంతాలుగా మార్చాలి.
ix. నీటి వనరుల లోపల మరియు పరిసరాలలో ఏదైనా పేరుకుపోయిన చెత్త ఉంటే తొలగించాలి.
x. 05.01.2026 న నిర్వహించబడే గ్రామ సభలో గ్రామ పంచాయతీని "చెత్త రహిత గ్రామ పంచాయతీ" గా ప్రకటించాలి. **ఇంకనూ ఎక్కడైనా లెగసి వేస్ట్ డంప్ లు మిగిలిపోయినచో, వాటికి ప్రత్యేక కార్యాచరణ చేపట్టవలెను.** SWPC షెడ్లకు వెళ్లే దారిని సూచిస్తూ మరియు చెత్త రహిత గ్రామంగా ప్రకటించిన వివరాలతో తగిన ప్రదేశాలలో సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలి.

**2. ప్రత్యేక గ్రామ సభల షెడ్యూలింగ్ – పంచాయత్ నిర్ణయి యాప్** - 03.01.2026 తేదీన, అందరు పంచాయతీ అభివృద్ధి అధికారులు తమ పరిధిలోని గ్రామ పంచాయతీలకు సంబంధించి 05.01.2026 న నిర్వహించబోయే ప్రత్యేక గ్రామ సభలను GS Nirnay (పంచాయత్ నిర్ణయి) యాప్‌లో తప్పనిసరిగా షెడ్యూల్ చేయవలెను. ఈ APP నందే VIKASIT BHARAT G RAM G అంశాన్ని మరియు స్వచ్ఛ సంక్రాంతి అంశాలను కూడా విడివిడిగా 5 వ తేదీ జరుగునట్లు షెడ్యూల్ చేసుకోవాలి.

**3. ప్రత్యేక గ్రామ సభ** – 05.01.2026 న "చెత్త రహిత గ్రామ పంచాయతీ" అంశాన్ని ప్రత్యేక అంశంగా గ్రామ సభ అజెండాలో చేర్చవలెను. గ్రామ సభలో గ్రామ పంచాయతీని "చెత్త రహిత గ్రామ పంచాయతీ"గా అధికారికంగా ప్రకటించాలి. అందుకు అవసరమైన అన్ని కార్యక్రమాలను చేపట్టేలా చేర్యలు తీసుకోవాలి.
**i. ప్రత్యేక గ్రామ సభపై విస్తృత ప్రచారం** - 05.01.2026 న నిర్వహించబడే ప్రత్యేక గ్రామ సభల నిర్వహణపై గ్రామ స్థాయిలో ప్రజలకు సమాచారం చేరవేయుటకు వీలుగా విస్తృత ప్రచారం కల్పించ వలెను.
**ii. ప్రజాప్రతినిధుల ఆహ్వానం -** 05.01.2026 న నిర్వహించబడే ప్రత్యేక గ్రామ సభలకు సంబంధిత గౌరవ ఎమ్మెల్యేలు (Hon'ble MLAs) మరియు గౌరవ ఎంపీలు (Hon'ble MPs) ను తప్పనిసరిగా ఆహ్వానించి, వారి భాగస్వామ్యాన్ని నిర్ధారించే విధంగా తగు చర్యలు తీసుకోవలెను.
**iii. ఫోటో ఎగ్జిబిషన్ (Before & After)** - ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో చేపట్టిన చర్యలను ప్రజలకు స్పష్టంగా తెలియచేసే విధంగా, 05.01.2026 న నిర్వహించబడే ప్రత్యేక గ్రామ సభలో "Before & After" ఫోటోలతో ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయవలెను.

**4. నిధుల వినియోగం** - ఈ ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమానికి సంబంధించి 15వ ఆర్థిక సంఘ గ్రాంట్లు/సాధారణ నిధులు వినియోగించుటకు అనుమతి ఇవ్వబడినది. గ్రామ పంచాయతీలు నిధులను ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం మాత్రమే వినియోగించాలి.

**5. సంక్రాంతి సంబరాలు**, 2026 - "స్వచ్ఛ సంక్రాంతి" కార్యక్రమంలో భాగంగా, అన్ని జిల్లాల నుండి ఎంపిక చేసిన ఉత్తమ Before & After ఫోటోగ్రాఫ్‌లను సిద్ధం చేయవలెను.

6. ఉత్తమ గ్రామ పంచాయతీల ఎంపిక – గణతంత్ర దినోత్సవం 2026 - "స్వచ్ఛ సంక్రాంతి – స్వచ్ఛ గ్రామ పంచాయతీలు – 2026" కార్యక్రమంలో ప్రతి జిల్లాలో ఉత్తమంగా పనితీరు కనబరిచిన మూడు గ్రామ పంచాయతీలను గుర్తించి, గణతంత్ర దినోత్సవం – 2026 సందర్భంగా సత్కరించుటకు ఎంపిక చేయవలెను.

**7. పర్యవేక్షణ & బాధ్యత** - జిల్లా పంచాయతీ అధికారులు (DPOs) తమ పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలలో **స్వచ్ఛ సంక్రాంతి – స్వచ్ఛ గ్రామ పంచాయతీలు – 2026** కచ్చితంగా అమలయ్యేలా పర్యవేక్షణ చేయవలెను. MPDOలు, Dy MPDOలు, మరియు ఇతర గ్రామ పంచాయతీల తనిఖీ అధికారలైన డివిజనల్ అభివృద్ధి అధికారులు, డివిజనల్ పంచాయతీ అధికారులు, జిల్లా పంచాయతీ అధికారులు మరియు జిల్లా పరిషద్ ముఖ్య కార్య నిర్వాహణ అధికారులు గ్రామ సభల నిర్వహణను పర్యవేక్షించి నివేదికలు సమర్పించ వలెను.

PR ONE APP నందు ప్రత్యేక TILE ఏర్పాటు చేయబడును మరియు అన్ని మండలాల నుండి MPDO మరియు Dy MPDO సంతకంలతో దృవీకరించిన సర్టిఫికేట్ లను DDO ల ద్వారా సేకరించి, డివిజన్ ల వారీకరో, జిల్లా వారీగా క్రోడీకరించి, జిల్లా పంచాయతీ అధికారులు మరియు జిల్లా పరిషద్ ముఖ్య కార్య నిర్వాహణ అధికారులు కమీషనర్, పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి వారి కార్యాలయంనకు నివేదికలు సమర్పించవలెను.

పై సూచనలు అన్నీ అత్యంత ప్రాధాన్యతతో అమలు చేయవలసిందిగా, 05.01.2026 తేదీన ప్రత్యేక గ్రామ సభలు సమర్ధవంతంగా నిర్వహించబడేలా అవసరమైన చర్యలు తీసుకోవలసిందిగా జిల్లా పంచాయతీ అధికారులను ఆదేశించబడినది.

V R K TEJA MYLAVARAPU,
I.A.S

కమిషనర్,
పంచాయతీ రాజ్ & గ్రామీణ అభివృద్ధి.
ఆంధ్ర ప్రదేశ్

వరకు

అందరు జిల్లా పంచాయతీ అధికారులకు,

నకలు

1. ముఖ్య కార్యనిర్వహణ అధికారులు, జిల్లా ప్రజా పరిషద్ వారలకు తగు చర్యల నిమిత్తం
2. OSD, కమీషనర్, PR&RD వారికి

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, PR&RD వారికీ తగు సమాచారం నిమిత్తం సమర్పించడమైనది.

Digitally signed by
VENKATA RAMAKRISHNA TEJA MYLAVARAPU
Date: 03-01-2026 18:41:55

# స్వచ్ఛ సంక్రాంతి - ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం

## స్వచ్ఛ ________ మండలం, _____________జిల్లా ధృవీకరణ పత్రం

## తేదీ:     .01.2026

____________మండలం, ____________ జిల్లా పరిధిలోని _____(సంఖ్య) గ్రామ పంచాయతీలలో 26 డిసెంబర్, 2025 నుండి 04 జనవరి, 2026 వరకు "స్వచ్ఛ సంక్రాంతి – ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం" నిర్వహించబడినది. ఈ కార్యక్రమంలో మండల పరిదిలోని క్రింద పేర్కొనిన ____ (సంఖ్య) గ్రామ పంచాయతీల పరిధి లోని పాత చెత్త కుప్పలు (లెగసీ వ్యర్థాలు), చెత్త కుప్పలు మరియు రోడ్ల మార్జిన్ లలోని పశువుల పేడ కుప్పలు పూర్తిగా తొలగించుట మరియు కంపోస్ట్ మరియు వర్మి కంపోస్ట్ తయారీ ప్రక్రియలో సాధించిన ప్రగతిని గ్రామ పంచాయితీల వారీగా నిర్ధారించటమైనది.

| వ. సం | గ్రా.పం. పేరు | జనాభా | చెత్త కుప్పలు లేవు అని నిర్ధారిస్తున్నారా? | | NADEP/నేల గుంతలు | | వర్మి కంపోస్ట్ తొట్టెలు | | ప్రస్తుతం అందుబాటులో ఉన్న వర్మి కంపోస్ట్ పరిమాణం మొత్తం KG లలో | పొడి చెత్తతో నింపిన తొట్ల సంఖ్య |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | అవును | కాదు | మొత్తం సంఖ్య | తడి చెత్త/ పశువుల పేడతో నింపినవి | మొత్తం సంఖ్య | నింపిన వర్మి కంపోస్ట్ తొట్ల సంఖ్య | | |
| | | | | | | | | | | |
| | | | | | | | | | | |
| | | | | | | | | | | |
| | | | | | | | | | | |
| | | | | | | | | | | |

పై గ్రామ పంచాయతీల నుండి అందిన నివేదికలు మరియు క్షేత్ర స్థాయి పరిశీలన ఆధారంగా పై వివరాలను ధృవీకరించబడినది. మండలాన్ని చెత్త కుప్పలు లేని "స్వచ్ఛ ______ మండలం" గా ప్రకటించడమైనది / ప్రకటించుటకు ______ రోజుల సమయం అవసరమైఉన్నది.

సంతకం: ___________
పేరు: __________
హోదా: ఉప మండల పరిషత్ అభివృద్ధి అధికారి (Dy. MPDO)
మండలం: __________

సంతకం: ___________
పేరు: __________
హోదా: మండల పరిషత్ అభివృద్ధి అధికారి (MPDO)
మండలం: __________